

# కాంగ్రెస్‌ను నమ్మితే.. గోస పడుతాం



హాజరైన ప్రజలు

- ఓట్ల కోసమే అమలు కానీ హామీలు
- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- పేదల్లో వెలుగులు నింపేలా కేసీఆర్ మ్యానిఫెస్టో
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 19 : కాంగ్రెస్ మాటలు నమ్మితే గోస పడుతామని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుకంటి చందర్ ఆదివారం రాత్రి కాలనీలోని 15,16,17,18,19 డివిజన్లలో రోడ్‌షో నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల వేళ ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇస్తూ మభ్యపెట్టాలని చూస్తున్నదని విమర్శించారు. ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మితే జీవితాలు ఆగమవుతాయన్నారు. 60యేండ్ల కాంగ్రెస్ పాలనలో కోట్లాటలు, స్కాంలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజల మధ్య ఉండకుండా , ప్రజల కోసం పని చేయని వాళ్లు ఎన్నికల వేళ ఓట్ల కోసం వచ్చి మాయ మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టులు, కబ్జాలతో అక్రమంగా సంపాందించిన సొమ్మును పంచి గెలువాలని చూస్తున్నారని విమర్శించారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కేసీఆర్‌తో కదం తొక్కి నిస్వార్థంగా రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేశానని గుర్తు చేశారు. ఆ సమయంలో 125 కేసులతోపాటు 45రోజులు జైలు జీవితం గడిపానాని వివరించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న తనకు మరోసారి అవకాశమిస్తే మరింత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రామగుండంలో తనను గెలిపిస్తే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజక వర్గాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేశారు. భవిష్యత్ బాగుం డాలంటే, కేసీఆర్ రుణం తీర్చుకోవడానికి వచ్చిన ఈ అవకాశాన్ని ఓటు ద్వారా కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించడంతోపాటు కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతన జరిగిన వేరు వేరుగా ఈ కార్యక్రమాల్లో రామగుండం ఎన్నికల ఇంచార్జీ మాజీ ఎమ్మెల్సీ నారాయణదాసు మారుతీ, మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు సాగంటి శంకర్, మందల కిషన్ రెడ్డి, బాదే అంజలీదేవీ, తాళ్ల అమృత రాజయ్య, గుర్తింపు సంఘం డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలి శ్రీనివాస్, మాదాసు రామ్మూర్తి, కాలనీ పార్టీ ఇన్‌చార్జి గుంపుల ఓదెలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు విజయచంద్రశేఖర్, ఎరవెల్లి గోపాల్ రావు, కుమార్‌నాయక్, పులి రాకేష్, దశరథమ్‌గౌడ్, సారయ్యనాయక్, కటకం సతీష్, గూడెల్లి రాంచందర్, దాసరి బాలరాజు, ముద్దసాని సంధ్యారెడ్డి, యాంసాని ఓదెలు, మోహన్,రవి, నల్ల మధుకర్ రెడ్డి, కందుల అనిల్, ముస్కే శ్రీనివాస్, మొక్కర మొగిలి, రౌతు రమేష్, రాజేష్‌నాయక్, పరకాల ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పోతన కాలనీ చౌరస్తాలో మాట్లాడుతున్న చందర్



41వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కోరుకంటి ఉజ్వల

# నాన్నను దీవించండి...

- 41వ డివిజన్ ప్రచారంలో కోరుకంటి ఉజ్వల

కోల్‌సిటీ, నవంబర్ 19: 'జనం కోసం పరితపించే మా నాన్నను మరోసారి దీవించండి' అని రామగుండం ఎమ్మెల్యే కుమార్తె ఉజ్వల అభ్యర్థించారు. ఈమేరకు నగర పాలక సంస్థ 41వ డివిజన్ గాంధీ నగర్‌లో నగర పాలక కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను, కార్పొరేటర్ గాదం విజయ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కోరుకంటి ఉజ్వల హాజరై గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టో వివరించారు. నాలుగేళ్లలో నియోజ కవర్గంలో ఎమ్మెల్యే కోరు కంటి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి మరోసారి గెలిపించాలని కోరారు. నైమా బిల్కీస్, ఫర్జానా, సాజీ దా షబానా, రిజ్వానా, సానియా, నేహా, అజ్మ త్ తాజ్, రిజ్వానా, హబీబా, నస్రీన్, ముంతా జ్, మేరాజ్, షాహిన్, లాస్య, ఫరీదా, మెహబీ, ముంతాజ్, సోని మహిళలు పాల్గొన్నారు.

# మానవ సేవే.. మాధవ సేవ



చిన్నారులకు పాకెట్ మనీ అందజేస్తున్న జ్యోతిగాంధీ ఫౌండేషన్ బాధ్యులు

కోల్‌సిటీ, నవంబర్ 19: మానవ సేవయే మాధవ సేవ అని, మంచి మనసుతో చేసే కార్యం మానవ జీవితానికి పరిపూర్ణత ఇస్తుం దని సీఎస్ఐ కరీంనగర్ అధ్యక్ష మండల పీఠాధిపతి రైట్ రెవరండ్ డా.కే.రూబెన్ మార్క్ అన్నారు. గోదావరిఖని సీఎస్ఐ సెయింట్ పాల్స్ చర్చిలో ఆదివారం జ్యోతి గాంధీ జయంతి పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు పాకెట్ మనీ అందజేశారు. ఫౌండేషన్ సేవలను బిషప్ అభినందించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ చైర్మన్ రెవరెండ్ ఎం.లక్ష్మణ్ జాకబ్, రామగుండం పాస్టర్ రెవరెండ్ దివాకర్, ఫౌండేషన్ కార్య నిర్వాహకులు దయానంద్ గాంధీ, వందన్ రాజ్, రూప తదితరులు అన్నారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమార్తె ఉజ్వల జన్మదినంతోపాటు లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ అధ్యక్షురాలు డా.లక్ష్మీవాణి, కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు కుమార్తె తేజశ్రీ జన్మదినం పురస్కరించుకొని గోదావరిఖని రాంనగర్‌లో చిన్నారులకు పాకెట్ మనీ అందజేశారు.

# చందర్ విజయం సాధించాలని పాదయాత్ర



గోదావరిఖని : పాదయాత్ర నుప్రారంభిస్తున్న ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్

ప్రచగోదావరిఖని, నవంబర్ 19: కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని, రామగుండం నియోజక వర్గం లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి బీఆర్ఎస్ నాయకులు కల్వల సాగర్, రాచర్ల నవీన్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సందీప్ రెడ్డిలు వేములవాడ ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావు ప్రారంభించారు. రాష్ట్రంలో, రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎంగా విజయం సాధించడం ఖాయమన్నారు. రామగుండం నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మేయర్ డా.బంగి అనిల్‌కుమార్, మూల విజయారెడ్డి, గోపు ఐల య్య, మురళీధర్‌రావు, పర్లపల్లి రవి, నాగభూషణం, మైస రాజేశ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ లో చేరికలు**

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం కార్పొరేషన్ 9,33, 44వ డివిజన్ మహవీర్ యూత్, ప్రజలు సుమారు 100 మంది, 11వ డివిజన్‌కు చెందిన 150 మంది రామగుండంఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే చందర్ వారికి కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. బంగారు తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జనగామ కవిత, నాయకులు తోకల రమేశ్, శంకర్, సత్యం, కౌటం బాబు, జక్కుల తిరుపతి, ప్రభంజన్ రెడ్డి, రామకృష్ణ, నీరటి శ్రీనివాస్, రత్నాకర్, ఎల్లయ్య, నాగభూషణ్, తిరుపతి, దాసరి శ్రీనివాస్, జడ్సన్ రాజ్ ఉన్నారు.

**21వ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం**

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 19: రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపే లక్ష్యంగా రామగుండం పట్టణంలోని 21వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారసంతలో చిరువ్యాపారులు, వినియోగదారులను కలిసి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు షమీం సుల్తానా అహ్మద్‌బాబు, ముస్తాఫా, తిరుపతి, గణేశ్, సాజిద్, అత్తరొద్దీన్, వేణుగోపాల్, ఆసిఫ్, తౌశిఫ్, నయీం, సలీం, రాజేందర్, అశ్వంత్, షాహిదా, సరిత, శోభారాణి, కోమల, షాహెదా, లక్ష్మి, శకుంతల, చంద్రకళ ఉన్నారు.

**మైనార్టీల సమావేశం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పట్టణంలోని విద్యుత్‌నగర్‌లో ముస్లిం మైనాటీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎండీ అహ్మద్‌బాబు తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నికల బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను రామగుండం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఎండీ సాజీద్, అతహరొద్దీన్, ముస్తఫా, సలీం, సర్వర్, తాజొద్దీన్, ఇంతియాజ్, హమీద్, తదితరులు ఉన్నారు.



జ్యోతినగర్(రామగుండం) : వారసంతలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ : తప్పిన ప్రమాదం

- పలువురికి స్వల్ప గాయాలు

సుల్తానాబాద్, నవంబర్ 19 : సుల్తానాబాద్ బస్టాండ్ ముందు రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో దాదాపు 20 మందికి స్వల్ప గాయాలయ్యాయి వారిని వెంటనే అంబులెన్స్ లో సుల్తానాబాద్ ప్రభుత్వ దావకానకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు సంఘటన జరిగిన తీరు ఇలా ఉంది గోదావరిఖనికి చెందిన ఆర్టీసీ బస్సు సుల్తానాబాద్ బస్టాండ్ లోకి వెళ్లేందుకు టర్న్ చేస్తుండగా కరీంనగర్ వైపు నుంచి పెద్దపల్లి వైపు వెళ్తున్న మరో ఆర్టీసీ బస్సు నేరుగా బస్సును ఢీ కొట్టింది దీంతో బస్సులోని ప్రయాణికులు దాదాపు 20 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి వెంటనే పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బస్సులను అక్కడి నుంచి తొలగించారు.